ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.05.2025 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. 2023 సంవత్సరానికి గాను 58వ జ్ఞానపీఠ అవార్డును సంస్కృత పండితులు జగద్గురు రామభద్రాచార్యులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్తఢిల్లీలో ప్రదానం చేశారు.
2. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రోత్సాహక తీవ్రవాదానికి వ్యతిరేకంగా మన దేశ వైఖరిని వివిధ దేశాలకు తెలియజెప్పేందుకు బహుళపక్ష ప్రతినిధి బృందాలను పంపాలని ప్రభుత్వం యోచిస్తోంది.
3. పాకిస్థాన్ కు ఆర్థికసహాయం అందించే విషయాన్ని, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ – IMF పునరాలోచించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు.
4. తుర్కియా నగరం ఇస్తాంబుల్ లో రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల స్థాయి సమావేశం ఇప్పుడు జరుగుతోంది.

PREZ - JNANPITH AWARD

2023 సంవత్సరానికి గాను 58వ జ్ఞానపీఠ అవార్డును సంస్కృత పండితులు జగద్గురు రామభద్రాచార్యులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఈరోజు కొత్తఢిల్లీలో ప్రదానం చేశారు. 2023 అవార్డుకుగాను జగద్గురు రామభద్రాచార్యను, సుప్రసిద్ధ ఉర్దూ కవి, సినీ రచయిత గుల్జార్ ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. సాహిత్యంలో విశిష్ట కృషి చేసినందుకు ఈ ప్రముఖులను జ్ఞానపీఠ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ఉభయులకు అభినందనలు తెలిపారు. కాగా, జగద్గురు రామభద్రాచార్య మాట్లాడుతూ... తన సాహిత్య కృషికి గుర్తింపు లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.

(సౌండ్ బైట్)

ఎన్.ఎస్.డి.

GOVT- DELEGATION

ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రోత్సాహక తీవ్రవాదానికి వ్యతిరేకంగా మన దేశ వైఖరిని వివిధ దేశాలకు తెలియజెప్పేందుకు బహుళపక్ష ప్రతినిధి బృందాలను పంపాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రతి బృందంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు వుంటారు. ఈ దౌత్యపరమైన చర్య కోసం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడారని ఆ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేష్ ఈరోజు కొత్త ఢిల్లీలో విలేఖరులకు తెలిపారు. పాకిస్తాన్ నుంచి వ్యాపిస్తున్న తీవ్రవాదంపై కొత్త ఢిల్లీ వైఖరిని మరింత స్పష్టం చేసేందుకు ఈ యాత్ర వచ్చే వారంలో ప్రారంభం కావచ్చు.

ఎన్.ఎస్.డి.

FUR. REV. RAJNATH BHUJ VISIT

పాకిస్థాన్ కు ఆర్థికసహాయం అందించే విషయాన్ని, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ –IMF పునరాలోచించుకోవాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కోరారు. ఈ నిధులలో అత్యధిక

భాగాన్ని పాకిస్తాన్ మద్దతు గల తీవ్రవాద మౌలిక సదుపాయాలకు మళ్లిస్తోందని ఈరోజు భుజ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ లో వైమానిక దళ సిబ్బందితో మాట్లాడుతు మంత్రి చెప్పారు.

(సౌండ్ బైట్-1)

పాకిస్తాన్ ఆశ్రయం ఇస్తున్న తీవ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడానికి భారత వైమానిక దళానికి కేవలం 23 నిమిషాలు మాత్రమే పట్టిందని, ఈ సైనిక చర్య తీవ్రవాదానికి గట్టి సందేశం పంపిందని, భారత సైనిక శక్తి సంసిద్ధతను తెలియజేసిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

(సౌండ్ బైట్-2)

ఎన్.ఎస్.డి.

SHAH-INAUGURATION

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తిరుగులేని రాజకీయ సంకల్పం, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల గురితప్పని సామర్థ్యం, వీటన్నింటికీ ఆపరేషన్ సిందూర్ ఒక ప్రత్యేక గుర్తుగా నిలుస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నిఘా సమాచారం పంచుకునేందుకు ఈరోజు కొత్త ఢిల్లీలో కొత్తగా నెలకొల్పిన మల్టీఏజెన్సీ సెంటర్ ను ప్రారంభించిన  అనంతరం అమిత్ షా మాట్లాడుతూ ఈ  విషయం చెప్పారు.

ఎన్.ఎస్.డి.

KISHAN REDDY - TIRANGA YATRA

భారతదేశంలో ఉగ్రవాద దాడులకు పాల్పడి పాకిస్తాన్ లో తలదాచుకుంటున్న ఉగ్రవాదులను మన దేశానికి అప్పగించినప్పుడే ఆ దేశంతో చర్చలు సాధ్యమని, ఉగ్రవాదులు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ను విడనాడాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బిజెపి

అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ - ఈ రెండు షరతులకు పాకిస్తాన్ ఒప్పుకోవాలని ఆయన అన్నారు. సిందూర్ సైనిక చర్య కేవలం శుభారంభమని, పాకిస్తాన్ తీవ్రవాదాన్ని విడిచిపెట్టాలని ఆయన అన్నారు. పాకిస్తాన్ లోని తీవ్రవాద స్థావరాలను నిర్మూలించాలని భారత్ డిమాండ్ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రేపు హైదరాబాద్ లో తిరంగ యాత్ర జరుగుతుందని కిషన్ రెడ్డి చెప్పారు. భారత సైన్యం సాధించిన విజయానికి గుర్తుగా ఈ యాత్ర జరుగుతుందని, ఇందులో అనేకమంది ప్రముఖులు, అధికారులు పాల్గొంటారని కిషన్ రెడ్డి చెప్పారు.

(సౌండ్ బైట్)

ఎమ్.ఎస్.ఎల్

IIFT - DUBAI CAMPUS

భారత విదేశ వాణిజ్య ఇన్స్టిట్యూట్ – IIFT మొదటిసారిగా దుబాయి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో తమ క్యాంపస్ లను ఏర్పాటు చేసింది. ఈ చర్య IIFT భౌగోళికంగా తమ మనుగడను విస్తరించుకునేందుకు తీసుకున్న కీలకమైన చర్య. కాగా, అంతర్జాతీయ వాణిజ్య విద్యలో మన దేశ భాగస్వామ్యాన్ని పటిష్టం చేస్తుంది. ఈ సందర్భంగా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... 2020 జాతీయ విద్యా విధానం స్ఫూర్తిని ఈ చర్య ప్రతిబింబిస్తుందని అన్నారు. భారతీయ విద్యను అంతర్జాతీయం చేయడంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని అన్నారు.

ఎన్.ఎస్.డి.

UKRAINE-RUSSIA TALKS

తుర్కియా నగరం ఇస్తాంబుల్ లో రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల స్థాయి సమావేశం ఇప్పుడు జరుగుతోంది. గత మూడేళ్లలో ఏదో ఒక స్థాయిలో ఈ రెండు దేశాలు ప్రత్యక్ష చర్చలు జరపడం ఇదే మొదటిసారి. కాగా, అనేక రోజుల అయోమయానికి అంతం పలుకుతూ, ఉక్రెయిన్

అధ్యక్షుడు ఒలోదిమీర్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ లు లేకుండా ఈ చర్చలు జరుగుతున్నాయి. ఉక్రెయిన్ బృందానికి రక్షణ శాఖ మంత్రి రుస్తెమ్ ఉమరో, రష్యా పక్షానికి క్రెమ్లిన్ సహాయకుడు ల్వాద్ మీర్ మెదెన్స్ కీ నాయకత్వం వహిస్తున్నారు. తుర్కియా విదేశాంగ మంత్రి హాకన్ ఫిదాన్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు.

ఎన్.ఎస్.డి

మిస్ వరల్డ్

72వ మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న యువతులు ఈరోజు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో జరిగిన వైద్య పర్యాటక కార్యక్రమానికి హాజరయ్యారు ఆఫ్రికా గ్రూప్ కి చెందిన 25 మంది యువతులకు ఆసుపత్రిలో ఘన స్వాగతం పలికారు. డాక్టర్ డి నాగేశ్వర్రెడ్డి ఆసుపత్రి గురించి వారికి వివరించారు. పోటీదారులు ఎండోస్కోపీ చికిత్స విభాగం, ఏఐ ఎక్స్పిరియన్స్ సెంటర్, కీమో వాట్ రీసెర్చ్ సెంటర్, స్కిల్ ల్యాబ్స్ పీడియాట్రిక్ వార్డ్ మొదలైన విభాగాలను సందర్శించి, రోగులతో ముచ్చటించారు. అనంతరం మహబూబ్నగర్ జిల్లాలోని పిల్లల మర్రిలో 700 సంవత్సరాల మర్రి చెట్టును కూడా పోటీదారులు సందర్శించారు.

డెస్క్

IRELAND-BALOCHISTAN

పాకిస్తాన్ లోని బలోచిస్తాన్ ప్రావిన్స్ లో మానవహక్కుల కార్యకర్తలపై పెరుగుతున్న దాడుల పట్ల ఐర్లాండ్ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో మానవహక్కుల పరిస్థితిని గమనిస్తామని స్పష్టం చేసింది. ఆ దేశ విదేశాంగ మంత్రి సైమన్ హారిస్ పార్లమెంట్ లో ఒక ప్రశ్నకు స్పందిస్తూ... మహరంగ్ బలోచ్, బిబౌ బలోచ్, గుల్జాది బలోచ్, బేబర్గ్ బలోచ్, సిబ్గా తుల్లా షాజితో పాటు, ప్రముఖ బలోచ్ న్యాయవాదులను అరెస్టు చేశారని చెప్పారు. ఇస్లామాబాద్ లోని ఐర్లాండ్ రాయబార కార్యాలయం ఆ ప్రాంతంలోని పరిణామాలను చురుగ్గా గమనిస్తోందని, యూరోపియన్ యూనియన్ ప్రతినిధి బృందం, భావస్వారూప్యత గల భాగస్వాముల సమన్వయంతో అంచనా వేసి, తగిన దౌత్య పరమైన స్పందనలను ప్రకటించడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు.

## SHAH-INAUGURATION

Union Home Minister Amit Shah today said that Operation Sindoor is a unique symbol of Prime Minister Narendra Modi's strong political will, accurate information from intelligence agencies and the infallible striking capability of our three armies. He said this after inaugurating new multi agency centre in Delhi for intelligence sharing purpose.

## IIFT - DUBAI CAMPUS

The Indian Institute of Foreign Trade (IIFT) has announced the establishment of its first overseas campus in Dubai, United Arab Emirates. This marks a key step in expanding IIFT's global presence and strengthening India's engagement in international business education.

Commerce and Industry Minister Piyush Goyal said that this truly reflects the spirit of the National Education Policy 2020, marking a new chapter in the internationalisation of Indian education and its growing role in shaping thought leadership globally. He said, it is also a testament to the strengthening India-UAE partnership, and this new campus will play a pivotal role in moulding the business leaders of tomorrow.

## GOVT- DELEGATION

Government is planning to send multi party delegations to different countries to present India's stand against Pakistan sponsored terrorism in the wake of Operation Sindoor. Sources said, each delegation is expected to have a group of MPs from both ruling and Opposition parties. Senior Congress leader Jairam Ramesh told reporters in New Delhi that Parliamentary Affairs Minister Kiren Rijiju has spoken to his party President Mallikarjun Khgare over this diplomatic outreach initiative. The move is intended to further highlight New Delhi's stance on terrorism emanating from Pakistan to the global community and is expected to kick start next week.

## PREZ - JNANPITH AWARD

President Droupadi Murmu today conferrend the 58th Jnanpith Award on Sanskrit scholar Jagadguru Rambhadracharya in New Delhi for the year 2023. Jagadguru Rambhadracharya and the renowned Urdu poet and lyricist Gulzar have been selected for this prestigious award for 2023.

These eminent personalities have been honoured with this award for their outstanding contribution in the field of literature.

Speaking on the occasion, the President congratulated both the literary personalities. On the occasion, Jagadguru Rambhadracharya expressed happiness on receiving the award saying his literary work was recognised.

**KISHAN REDDY - TIRANGA YATRA**

Union Coal Mines Minister and Telangana BJP state president G Kishan Reddy today said, talks with Pakistan will be possible only when it hands over the terrorists who are taking shelter in Pakistan after carrying out terror activities in India and leaving Pak Occupied Kashmir. Speaking to the media in Hyderabad, the Minister said, talks will be possible only when these two conditions are met.

He criticized Pakistan for its handling of terrorism and stated India's firm stance that the completion of Operation Sindoor marks only a preliminary phase. He emphasized that India demands the eradication of terrorist sanctuaries in Pakistan and the evacuation of Pakistan-occupied Kashmir before any diplomatic dialogue can occur.

Mr. Reddy announced that the Tiranga Yatra will be held in Hyderabad tomorrow to honour the army for its success in Operation Sindoor. He said, the event aimed at celebrating the Indian Army's achievements and included participation from various dignitaries and officials.

**(Soundbyte- Kishan Reddy- Hindi)**

<><><> **M S Lakshmi, Hyderabad,MAIL,1656 HRS**

**IRELAND-BALOCHISTAN**

The Irish government has expressed deep concern over the increasing crackdown on civil society activists in Balochistan province of Pakistan and reaffirmed its commitment to monitoring the human rights situation in the region. In response to a parliamentary question, Ireland's Minister for Foreign Affairs and Trade, Simon Harris, acknowledged the recent arrests of prominent Baloch human rights advocates, including Mahrang Baloch, Beebow Baloch, Gullzadi Baloch, Bebarg Baloch, and Sibghatullah Shaji. In a written response, Mr Harris stated that the Irish Embassy in Islamabad is actively tracking developments in the region and is coordinating with the European Union delegation and other like-minded partners to evaluate an appropriate diplomatic response. Highlighting

Ireland's steadfast stance on global human rights, Mr Harris emphasized that fundamental civil liberties, such as freedom of expression, peaceful protest, and political participation, are central pillars of Ireland's foreign and trade policy. He said, the situation in Balochistan is deeply troubling and Ireland remains committed to ensuring that fundamental rights are respected globally.

International human rights organisations have repeatedly condemned the increasing number of enforced disappearances and arbitrary detentions in Balochistan, accusing the Pakistani of suppressing dissent and silencing political activists through unlawful means.

**FUR. REV. RAJNATH BHUJ VISIT**

**India has asked the International Monetary Fund to reconsider its financial assistance to Pakistan. Defence Minister, Rajnath Singh, has said that a large portion of the funds will be directed toward supporting terror-related infrastructure within Pakistan. Addressing the Air Warriors at Air Force Station Bhuj today, Mr. Singh commended the Indian Air Force for its swift and decisive action during Operation Sindoor, stating that it made all Indians proud, both at home and abroad.** Mr. Singh said that it took just 23 minutes for the Air Force to dismantle terrorist infrastructure being harboured in Pakistan. He emphasized that the operation sent a strong message against terrorism and showcased India’s military strength and preparedness. The Defence Minister said that in Operation Sindoor, the armed forces not only dominated the enemy but also succeeded in decimating them. He added that the effective role played by the Indian military during Operation Sindoor is being appreciated not only in India but also abroad.

**The Defence Minister said the Indian Air Force has not only displayed exemplary courage but has also set new benchmarks for India’s defence capabilities. He said the world has taken note of the strength and precision of India’s air defence systems. Mr. Singh said it is no small matter that our Air Force has the capability to reach every corner of Pakistan, and this has been proven during Operation Sindoor.**

**The Defence Minister, who is on a visit to Bhuj today, will visit Smritivan in Bhuj, a memorial and museum built as a tribute to those who lost their lives in the 2001 earthquake.**